కలిగియున్నది. నీవు ఊహించని ఒక శ్రేష్టమైన, సంపూర్ణమైన మరియు ఎప్పటికి నిలిచి వుండే ఒక నిజమైన, నిత్యజీవము ఆయనను బట్టి నీకు కలుగుతుంది.

**నీవు అలసిపోయావా? కృంగియున్నావా? నిరాశతో నిండియున్నావా?** యేసు నుండి ఈ ప్రేమగల ఆహ్వానమును స్వీకరించుము: “ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును” (మత్తయి. 11:28–29).

నేస్తమా, యేసు యొక్క ఆహ్వానము నమ్మకమైనది మరియు ఆదరణతో కూడినది. దీనిని నీవు తృణీకరింపకుము. నీవెక్కడున్నా సరే, నీ మనవి వినుటకు ఆయన అక్కడే వున్నాడు. నీ పాప క్షమాపణ కొరకు మరియు నీ శూన్యమైన జీవితము రూపాంతరము చెందుటకు, నీ పాపములను ఒప్పుకొని, పశ్చాత్తాపముతో యేసునకు మొఱ్ఱ పెట్టుము. అప్పుడు కేవలం క్షణికమాత్రము గాక జీవితాంతము వుండే గొప్ప మార్పును నీకు నీవే గమనించెదవు.

యేసు గురించి ఇంకను తెలుసుకోవాలంటే, పరిశుద్ధ బైబిల్‌ను పొందుకొని బాగా చదవండి. యేసు మాటలను అధ్యయనం చేసి వాటికి లోబడిన వారి జీవితము అద్భుతముగా మారుతుంది.

**SPACE FOR CONTACT :**



# ఆయన నీ కొరకు వచ్చెను

చల్లని చలికాలవు రాత్రివేళ మంట వద్ద తన్ను తాను వెచ్చబరచుకొంటున్న ఒక రైతు వుండెను. అకస్మాత్తుగా అతడు వంట గది తలుపును ఏదో తాకిన శబ్దాన్ని విన్నాడు. అతడు కిటికి వద్దకు వెళ్ళి, వెచ్చదనం కోసం లోపలికి వెళ్ళాలని ప్రాకులాడుతూ వణుకుచున్న చిన్న పిచ్చుకలను చూశాడు.

అతడు హృదయములో, "ఈ చిన్న పిచ్చుకలను నేను బయట చనిపోనివ్వను" అని అనుకొన్నాడు. కాబట్టి అతడు బాధపడుతున్న పిచ్చుకల కోసం ధాన్యపు గదిని తెరిచాడు. గదిలో లైట్లు వేసి ధాన్యపు గింజలను తలుపు దగ్గర చల్లాడు. కాని పక్షులు లోపలికి రాలేదు.

అప్పుడు ఆ పక్షులను ధాన్యపుకొట్టు వైపు తోలాలని కొన్ని రొట్టె ముక్కలను చల్లాడు. కాని ఆ ప్రయత్నం కూడ పనిచేయలేదు. అతడు వాటికి సహాయం చేయాలనుకొన్నాడని అర్థం చేసుకోలేని ఈ చిన్న పక్షులు అతని పెద్ద ఆకారమును చూసి భయపడ్డాయి.

మిగుల నిరాశతో ఆ వ్యక్తి ఇంటికి తిరిగివచ్చి చలిలో చనిపోతున్న పిచ్చుకలను కిటికీ గుండా చూశాడు. వాటిని తీక్షణంగా చూస్తున్నప్పుడు అతనికొక బ్రహ్మాండమైన ఆలోచన మెరుపు వలె తట్టింది - "ఒకవేళ నేను గనుక ఒక్క క్షణం పాటు పక్షుల్లో ఒక పక్షినైతే, వాటిని భయపెట్టకుండా సురక్షితమైన మార్గాన్ని నేను వాటికి చూపగలను."

అదే సమయములో క్రిస్మస్ ఆరాధనను ప్రకటించే చర్చి గంటల శబ్దాన్ని అతడు విన్నాడు. ఆ సమయములో దేవుడు మానవులను రక్షించుటకు ఒక మానవునిగా మారిన ప్రాముఖ్యతను సందేహముతో నిండిన తన మనస్సు గ్రహించెను. విశ్వమునకే గొప్ప ప్రభువైన దేవుడు మనిషిగా మారడంతో పోలిస్తే మనిషి పక్షిగా మారడంలో ఏమి లేదు అని గ్రహించాలి.

వణుకుతున్న ఈ చిన్న పక్షుల వలె ఈ చీకటి లోకంలో నీవు అభద్రతతో, సంతోషము లేక బాధపడుతున్నావా? నీవు పాపములో, దుఃఖములో చిక్కుకొన్నావా? నీవు ప్రజల మధ్యలో వున్నప్పటికీ, నిరాశ మరియు నిస్సహాయత గల భావనలు కలిగియున్నావా?

**అయితే నీకొక శుభవార్త!**

కృంగిన మానవులను పాపం, ఒంటరితనం మరియు నిత్యనాశనం నుండి రక్షించడానికి భూమ్యాకాశాలను సృష్టించిన దేవుడు మనిషిగా మారి మన మధ్య నివసించాడు. ఆయన మనిషి దుఃఖాలను విజయవంతముగా ఎదుర్కొని, పాపరహిత జీవితాన్ని జీవించి, అమూల్యమైన సత్యాలను బోధించి, పాపం మరియు నిరీక్షణలేని స్థితి నుండి బయటకువచ్చే స్వేచ్ఛా మార్గాన్ని చూపాడు.

**ఆయన నీ కొరకు వచ్చెను.** ఇదే క్రిస్మస్ సందేశము.

అవును, నిజంగానే దేవుడు మనిషిగా మారి తన్ను తాను మన పాపాలకు మూల్యముగా బలియిచ్చి సిలువ మీద మనకోసం చనిపోయి మూడవ రోజున సమాధి నుండి లేచాడు. నీవు పరలోకానికి చేరాలని యేసు ఈ భూమిపై జన్మించాడు. నీవు పాపముపై విజయము పొందడానికి ఆయన నీ పాపాల కొరకు చనిపోయాడు; నీవు నిత్యజీవాన్ని కలిగియుండడానికే ఆయన మరణం నుండి లేచాడు.

ప్రియమైన స్నేహితుడా, నీ కులం, మతం, రంగు, జాతి, సామాజిక స్థితి మరియు గతి ఏదైనా పర్వాలేదు - దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనేది ముమ్మాటికి నిజం. దేవుని వాక్యములో ఇలా వ్రాయబడినది, "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా. 5:8).

నీవు ఏమిచేసినను నీ యొక్క దుస్థితిని మార్చుకొనలేవు. లోక రక్షకుడైన యేసుక్రీస్తును బట్టియే నీకు ఒక గొప్ప నిరీక్షణ